తెలంగాణ ప్రజావారధి

ప్రతి అడుగు నిజం వైపు

www.telanganaprajavaradhi.com

తెలుగు దినపత్రిక



హైదరాబాద్ శుక్రవారం 27 - 11 - 2026 ఎడిటర్ : యాదగిరి అవిశెట్టి పేజిలు : 3

ఈనెల 29న మోత్కూరులో..

తుంగతుర్తి నియోజకవర్గస్థాయి దీక్షా దివస్

బీఆర్ఎస్ మోత్కూరు మండల అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్



ప్రజావారధి/మోత్కూరు

ఈనెల 29న మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తుంగతుర్తి నియోజకవర్గస్థాయి దీక్షా దివస్ సభ నిర్వహించనున్నట్టు బీఆర్ఎస్ మోత్కూరు మండల అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్ తెలిపారు. దీక్షా దివస్‌ను విజయవంతం చేయాలని కోరుతూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గురువారం మోత్కూరు మండలం పాలడుగు, రాగిబావి గ్రామాల్లో సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2009 నవంబర్ 29న తెలంగాణ రాష్ట్ర కోసం కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించారన్నారు. తెలంగాణ ఉద్యమంలో మేధావులు, విద్యావంతులు, విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజలను ఏకం చేశారని, సకల జనుల సమ్మె వంటి ఉద్యమాలతో తెలంగాణ సాధించారని చెప్పారు. తెలంగాణ ఉద్యమ ఘట్టాలను, అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడానికి బీఆర్ఎస్ దీక్షా దివస్ సభ నిర్వహిస్తుందని, మోత్కూరులో ఈనెల 29న ఉదయం 10 గంటలకు నియోజకవర్గ స్థాయిలో తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ నాయకత్వంలో దీక్షా దివస్ సభ జరుగుతుందన్నారు. మోత్కూరులో జరుగుతున్న నియోజకవర్గస్థాయి దీక్షా దివస్‌ను విజయవంతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో తరలిరావాలని కోరారు. గ్రామశాఖ అధ్యక్షులు మరిపెల్లి చంద్రయ్య, పసునూరి సత్తిరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశాల్లో మోత్కూరు మార్కెట్ మాజీ చైర్మన్ కొణతం యాకూబ్ రెడ్డి, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేష్, మాజీ సర్పంచ్ రాంపాక నాగయ్య, మాజీ ఎంపీటీసీ పానుగుల విష్ణుమూర్తి, రాగిబావి సర్పంచ్ మెండు శ్రీవాణిచంద్రశేఖర్ రెడ్డి, కక్కిరేణి వెంకటేశం, పులగం దామోదర్ రెడ్డి, యెన్నం మధుసూదన్ రెడ్డి, రాంపాక మల్లేష్, ఎలుగ వెంకట్ రెడ్డి, కక్కిరేని చంద్రయ్య, పులగం నర్సిరెడ్డి, పెసరు నర్సిరెడ్డి, రాంపాక స్వామి, ఉపేందర్, మర్రి నరేష్, సింగిరెడ్డి నర్సింహారెడ్డి, కొంపల్లి అంజయ్య, మోత్కూర్ చిటికలయ్య, పబ్బు మల్లికార్జున్, పబ్బు చంద్రయ్య, కొంపల్లి మల్లేష్, బొడిగ మల్లేష్, బరిగల నారాయణ, పబ్బు హనుమయ్య, బరిగల రాజు, పబ్బు నరేందర్, కొంపెల్లి నాగార్జున, మోత్కూర్ గోపాల్, పబ్బు భాను, బొడిగె కంట్లం తదితరులు పాల్గొన్నారు.

- పాల్గొననున్న మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్
- దీక్షా దివస్ సభను కార్యకర్తలు విజయవంతం చేయాలి

తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిలుపు వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక

శుక్రవారం
27 - 11 - 2026

ఇందిరమ్మ బీమా పథకంలో

భార్యాభర్తలిద్దరికీ అవకాశం కల్పించాలి

కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గుత్తా రవీందర్ రెడ్డి

ప్రజావారధి/శాలిగౌరారం

ఇందిరమ్మ బీమా పథకంలో భార్యాభర్తలిద్దరికీ అవకాశం కల్పించాలని శాలిగౌరారం మండల అంబారిపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గుత్తా రవీందర్ రెడ్డి కోరారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడేళ్ల కాలంలో ప్రజా సంక్షేమానికి అనేక పథకాలను అమలు చేస్తూ ప్రజల ఆదరణ పొందుతుందన్నారు. ప్రజలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్లు, సన్న బియ్యం పంపిణీ, రైతులకు రుణమాఫీ, మహిళలకు వడ్డీలేని రుణాలు, విద్యార్థుల కోసం ఇంటిగ్రేటెడ్ పాఠశాలల ఏర్పాటు వంటి పలు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. నూతనంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ బీమా



పథకం కూడా నిరుపేద కుటుంబాలకు ఎంతో ఉపయోగకరంగా ఉందని, ఈ పథకంలో కొన్ని మార్పులు చేయాల్సిన అవసరం ఉందని, ప్రస్తుతం కుటుంబంలో భర్తకు బీమా వర్తిస్తే భార్యకు నామినీగా బీమా ప్రయోజనం అందే అవకాశం ఉందని, అయితే భార్య మరణించిన సందర్భంలో భర్తకు అదే విధంగా బీమా ప్రయోజనం వర్తించేలా అమలు చేయాలని కోరారు. ఇందిరమ్మ కుటుంబ బీమా పథకంలో కుటుంబంలో భార్యాభర్తలిద్దరికీ బీమా వర్తించేలా అమలు చేసినట్టయితే పేద కుటుంబాలకు మరింత ప్రయోజనం కలుగుతుందన్నారు.

ఇంచార్జ్ డీఆర్వో అశోక్ రెడ్డిని సన్మానించిన ప్రజాప్రతినిధులు



ప్రజావారధి/శాలిగౌరారం

నల్గొండ ఇన్‌ఛార్జ్ జిల్లా రెవెన్యూ అధికారిగా నియమితులైన యారాల అశోక్ రెడ్డిని గురువారం శాలిగౌరారం మండల ప్రజాప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. శాలిగౌరారం మండలం మాదారం గ్రామానికి చెందిన ఆర్డీవో అశోక్ రెడ్డి ఇంచార్జ్ డీఆర్వోగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా మాదారం సర్పంచ్ తోటకూరి పరశురాం, మాజీ జడ్పీటీసీ నోముల వెంకన్న యాదవ్, శాలిగౌరారం మార్కెట్ డైరెక్టర్ రాజుల శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు చెప్పారు. జిల్లా రెవెన్యూ పరిపాలనలో ఆయన సేవలు ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయని, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని వారు ఆకాంక్షించారు.

తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక

మాదారంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



ప్రజావారధి/శాలిగౌరారం

శాలిగౌరారం మండలం మాదారం గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ తోటకూరి పరశురాం మాట్లాడుతూ రాజ్యాంగం ప్రజాస్వామ్యానికి పునాది అని, హక్కులను, సమానత్వాన్ని, స్వేచ్ఛను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అంబాల హరీష్, వార్డు సభ్యులు, గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.